క్లుప్తంగా

ఆలయ కమిటీ ఎన్నిక

నకిరేకల్: పట్టణంలోని లక్ష్మీగణపతి ఆలయ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఆలయ అధ్యక్షుడిగా బ్రహ్మదేవర రవిశంకర్, ఉపాధ్యక్షులుగా వలిశెట్టి మల్లేష్, పల్స శ్రీను, కొండేటి శ్రీను, దీకొండ ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా పందాల సైదులు, సహాయ కార్యదర్శులుగా కారింగి నాగరాజు, మార్త నాగయ్య, చాగోని లింగయ్య, కోశాధికారిగా ఊర శ్రీనివాస్, సభ్యులుగా ఉయ్యాల శ్రీను, కర్నాటి ఉదయ్, మోర వేణుచారి, రాపోలు ప్రదీప్, సురేపల్లి అమరేందర్, వాలుగొండ వెంకటేశ్వర్లు, బోడ సంపత్, బేకంటి నాగరాజు, యాసారపు శ్రీకర్, బ్రహ్మదేవర శ్రీనివాస్, సంకోజ్ సతీష్‌ను ఎన్నికయ్యారు.

మాంసం విక్రయ దుకాణాలను తొలగించాలి

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ముందు గల అంగడి స్థలంలో నిర్వహిస్తున్న మాంసం విక్రయ దుకాణాలను తొలగించాలని శనివారం ఎస్‌ఐ అంతిరెడ్డికి నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ దుకాణాలను తొలగించాలని గ్రామ పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసినా బేఖాతరు చేస్తున్నారని, వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మేడబోయిన శ్రీనివాస్, నడింపల్లి శ్రవణ్, నోముల నాగరాజు, కన్నెబోయిన నర్సింహ, పాలకేరి రమేష్ తదితరులు ఉన్నారు.

ఏబీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడిగా శేఖర్



మర్రిగూడ: మండల కేంద్రానికి చెందిన వట్టికోటి శేఖర్ అఖిల భారత రజక సంఘం(ఏబీఆర్‌ఎస్) మునుగోడు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా శనివారం నియమితులయ్యారు.

బీజేవైఎం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ టూటౌన్: బీజేపీ యువ మోర్చా జిల్లా నూతన కమిటీని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ శనివారం ఒక ప్రకటనలో ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆరుగురు, ప్రధాన కార్యదర్శులుగా ముగ్గురు, జిల్లా కార్యదర్శులుగా ఆరుగురు, స్పోక్స్‌పర్సన్‌లుగా ఇద్దరిని నియమించారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా దాసరి వెంకన్న



కనగల్: బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ ఉద్యమకారుడు దాసరి వెంకన్న శనివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పులకరం భిక్షంలకు ధన్యవాదాలు తెలిపారు.

మద్యం, నగదు తరలిస్తే చర్యలు తప్పవు



వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ వెంకట్

చండూరు: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాహనాల్లో మద్యం, నగదు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చండూరు సీఐ వెంకట్ అన్నారు. చండూరు మండల పరిధిలోని ఉడతలపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద శనివారం ఆయన పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చండూరు సర్కిల్ పరిధిలో గూడపూర్, ఉడతలపల్లి గ్రామాలలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నకిరేకల్ అధ్యాపకుడికి ప్రశంసలు



ప్రశంసాపత్రం అందుకుంటున్న మధుసూదన్‌రెడ్డి

నకిరేకల్: నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్రం అధ్యాపకుడు జి. మధుసూదన్‌రెడ్డి ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ సమ్మేళనంలో మధుసూదన్‌రెడ్డి పాల్గొని 'రోల్ ఆఫ్ ఉమెన్ ఇన్ స్పైరింగ్ అండ్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ఆఫ్ సొసైటీ' అనే అంశంపై పేపర్ ప్రెసంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాల భాస్కర్ చేతుల మీదుగా మధుసూదన్‌రెడ్డి ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నార్కట్‌పల్లి: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్‌ఐ అంతిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని నెమ్మాని గ్రామంలో శనివారం పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్‌ను నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బస్సులు నడవక ఇబ్బందులు

- మునుగోడు-చండూరు మండలాల మధ్య ఆటో ప్రయాణమే దిక్కు
- బస్సులు నడపాలని కోరుతున్న రెండు మండలాల ప్రజలు



ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ప్రజలు

మునుగోడు: మునుగోడు నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ పలు ప్రభుత్వ కార్యాలయాలు చండూరు మండలంలో ఉన్నాయి. అంతేకాకుండా వ్యాపారులు, ప్రజలు నిత్యం ఈ రెండు మండలాల మధ్య రాకపోకలు సాగిస్తుంటారు. కానీ ఈ రెండు మండలాల మధ్య ప్రస్తుతం ఒక్క ఆర్టీసీ బస్సు కూడా నడవడం లేదు. గతంలో నడిచిన ఒకే ఒక్క బస్సు సర్వీసును ఏడేళ్ల క్రితం రద్దు చేయడంతో ప్రయాణికులు, ప్రజలు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. కానీ మునుగోడు, చండూరు మండలాల మధ్య ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో మహిళా ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోల్లో ప్రయాణిస్తున్నారు. అయితే ఆటోవాలాలు దాదాపు ఒక్కో ఆటోలో 12 నుంచి 14 మంది ఎక్కితే తప్ప ముందుకు కదలడం లేదు. దీనికి తోడు ఆటో నిండా నిండేందుకు అరగంట నుంచి గంట సమయం పడుతుండడంతో ఆటో వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు రెండు మండలాల మధ్య కనీసం రోజుకు మూడుసార్లు ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోజుకు రెండు మార్లు నడపాలి



మునుగోడు-చండూరు మండలాలు పక్కపక్కనే ఉండటంతో నిత్యం అనేక మంది రాకపోకలు జరుపుతుంటారు. కానీ బస్సులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం రోజుకు రెండు మార్లు ఉదయం, సాయంత్రం వేళ బస్సులు నడిపితే బాగుంటుంది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి.

– చాపల శ్రీను, సీపీఐ మండల కార్యదర్శి

ఆటో నిండేంత వరకు ఆగాల్సిందే



ఏదైనా పనిమీద చండూరు మండలానికి వెళ్లాలంటే బస్సులు లేకపోవడంతో ఆటోలో వెళ్తున్నాం. అయితే ఆ ఆటోలు కూడా వెంటనే పోవు. ఆటో నిండా నిండిన తర్వాతే వెళ్తారు. దీంతో గంటల తరబడి ఆటోల వద్ద నిరీక్షించాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కూడా వినియోగించుకోలేకపోతున్నాం.

– గోసుకొండ మారమ్మ, పలివెల

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టౌన్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని అక్షర స్కూల్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్, యంగ్ అచీవర్స్ డే కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను ఉన్నత లక్ష్యం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కక్కిరేణి లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ పోలోజు నాగేందర్, ప్రిన్సిపాల్ అనూష, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, అంగోతు ప్రదీప్‌నాయక్, ప్రదీప్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్సీలు



రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీలు, పూల రవీందర్, బి. మోహన్‌రెడ్డి

నల్లగొండ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శనివారం మాజీ ఎమ్మెల్సీలు బి. మోహన్‌రెడ్డి, పూల రవీందర్ కలిసి సన్మానించారు. అనంతరం వారు ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, పెండింగ్ డీఏల మంజూరు తదితర సమస్యలు పరిష్కరించాలని సీఎంకు విన్నవించారు. సమస్యలు పరిష్కరిస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. వారి వెంట పీఆర్‌టీయూ టీఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకటరెడ్డి ఉన్నారు.

వైభవంగా రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం



కల్యాణోత్సవంలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దంపతులు

చండూరు: మండలంలోని తుమ్మలపల్లిలో గల రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఆయన సతీమణి లక్ష్మి హాజరై పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకొచ్చారు. అనంతరం కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ, చైర్మన్, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

బ్రహ్మోత్సవాల సందర్భంగా తుమ్మలపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. మొదటి బహుమతిని బంగారుగడ్డ టీం, ద్వితీయ బహుమతిని తుమ్మలపల్లి టీం, తృతీయ బహుమతిని చండూరు కింగ్ స్టార్ టీం గెలుపొందాయి. బంగారుగడ్డ టీం కెప్టెన్ సుంకరి తరుణ్‌కి దాత ఎత్తపు మధుసూదన్‌రావు ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ కాశమల్ల అనిల్, కురుపాటి సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు రామలింగారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మాదగోని నాగార్జున, సీపీఐ నాయకుడు మాదగోని అరుణ్‌గౌడ్ పాల్గొన్నారు.

పేద ముస్లిం కుటుంబాలకు చేయూత

నకిరేకల్: రంజాన్ మాసం సందర్భంగా సహాయత ట్రస్ట్, హైదరాబాద్ సహకారంతో నకిరేకల్ ముస్లిం మైనార్టీ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 250 పేద ముస్లిం కుటుంబాలకు 25కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అబ్దుల్ రషీద్, యాసిన్, షరీఫ్, రిటైర్డ్ తహసీల్దార్ అజీజ్, అసోసియేషన్ అధ్యక్షుడు ఫహీం, నవీద్, జాకీర్, నాయకులు కొండ వెంకన్న, లింగాల వెంకన్న, షబానా తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్‌లో ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

నల్లగొండ టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులకు భద్రత కల్పించడంతో పాటు ఇళ్ల స్థలాలు, ఇళ్లు, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దోటి శ్రీనివాస్, పులిమామిడి మహేందర్ రెడ్డి, రెడ్డిపల్లి యాదగిరి, కత్తుల యాదగిరి, పిట్టల రామకృష్ణ, మాధురి యాదగిరి, రవి, శ్రీనివాస్, కనయ్య, అశోక్, ముత్తయ్య, చింత యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన అవసరం



నకిరేకల్: మాట్లాడుతున్న ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పూర్ణచందర్



నార్కట్‌పల్లి: ఆశ వర్కర్లను సన్మానిస్తున్న పీహెచ్‌సీ వైద్యులు

నకిరేకల్: క్షయ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని నకిరేకల్ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. పూర్ణచందర్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం ఏరియా ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్వరం, దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గినట్లయితే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయా యూనిట్ అధికారి యాసారపు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్లు యోగస్విని, వెంకటేషం, శృతి, సిబ్బంది సునంద, సుకన్యరెడ్డి, నర్సింహాచారి, రాపోలు రవి, వెంకన్న, సృజన తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి: ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్కట్‌పల్లి పీహెచ్‌సీలో శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ గాదరి రామకృష్ణ మాట్లాడుతూ.. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడం, సరైన వైద్యం చేయడం ద్వారా క్షయ వ్యాధిని నివారించవచ్చన్నారు. అనంతరం 2023లో క్షయ వ్యాధి నిర్మూలనలో అంకితభావంతో పనిచేసిన ఆశ వర్కర్లు బండారు పద్మ, చెరుకుపల్లి సరిత, కొండ వాణిని సన్మానించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, అజయ్‌కుమార్, పద్మ, పల్లె దవాఖాన వైద్యులు లావణ్య, మమత తదితరులు ఉన్నారు.

పోషకాహారం తీసుకోవాలి



నల్లగొండ: పోషకాహారం పంపిణీ చేస్తున్న భారత ఆహార సంస్థ డీఎం సుశీల్‌కుమార్‌సింగ్

నల్లగొండ: పోషకాహారం పట్ల అవగాహన అవసరమని భారత ఆహార సంస్థ డీఎం సుశీల్‌కుమార్ సింగ్ అన్నారు. జాతీయ పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా శనివారం నల్లగొండ పట్టణంలోని రామగిరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు సంతులిత ఆహారం, పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. చిరుధాన్యాలను ప్రతిరోజు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు చిరుధాన్యాలతో చేసిన ఉత్పత్తులను, నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్లు ప్రసాద్, రఘుపతి, నరేష్, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: మండలంలోని శాలిగౌరారం, పెర్కకొండారం సెక్టార్‌లలోని అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ అస్రా అంజుమ్ పాల్గొని పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శాలిగౌరారం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం నిర్వహించగా.. పెర్కకొండారం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు భవాని, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన..

మర్రిగూడ: మండలంలోని లెంకలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణులు ఆరోగ్య సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మిర్యాల పద్మ వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎ. ఆండాలు, సీహెచ్. పద్మ, ఆశ కార్యకర్తలు ఎ. పద్మ, ఎస్‌కే సైదాబీ, జ్యోతి పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో పీహెచ్‌సీ హెచ్‌ఈఓ వెంకన్న, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశం పాల్గొని మాట్లాడారు. చిన్నారులు పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాల గురించి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం గీత రమణ, అంగన్‌వాడీ టీచర్లు రాజ్యం, సుజాత, శ్రీదేవి, రేణుక, మమత తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు: మండలంలోని జమస్తాన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏ. మల్లమ్మ, ఈశ్వరమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: మండలంలోని ఆరేగూడెం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పారిజాత మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, యువతులకు రక్తహీనత సమస్య రాకుండా ఉండేందుకు గాను తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాల వలన కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో యూపీఎస్ హెచ్‌ఎం కే. ఉదయ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయా, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నాసా స్పేస్ కాంటెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నకిరేకల్: ఇటీవల నిర్వహించిన నాసా స్పేస్ కాంటెస్ట్‌లో నకిరేకల్ పట్టణంలోని న్యూవిజన్ స్కూల్‌కు చెందిన 34మంది విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. అశోక్‌కుమార్ శనివారం తెలిపారు. 8, 9వ తరగతి విద్యార్థులు నాలుగు గ్రూపులుగా విడిపోయి నాలుగు నెలల పాటు జరిగిన నాసా స్పేస్ కాంటెస్ట్‌లో పాల్గొని నాలుగు ప్రాజెక్టులు చేశారని వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నకిరేకల్: పట్టణంలో విద్యుత్ తీగలకు తాకుతున్న చెట్ల కొమ్మలు కొట్టివేస్తుండడంతో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ సాయిగణేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు పన్నాలగూడెం మార్కెట్ రోడ్డు, సుందరయ్యనగర్, వాసవినగర్, పద్మానగర్, బాబాసాహెబ్‌గూడెం, మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఆర్లగడ్డగూడెం, మర్రూరు, చందుపట్ల సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు.

నార్కట్‌పల్లి మండలంలో..

నార్కట్‌పల్లి: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా నార్కట్‌పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నార్కట్‌పల్లి, మాధవ యడవల్లి, మాండ్ర గ్రామాలలో ఆదివారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మయ్య శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

శాలిగౌరారం మండలంలో..

శాలిగౌరారం: మండలంలోని శాలిగౌరారం, ఆకారం, భైరవునిబండ, వంగమర్తి, వల్లాల గ్రామాలలో ఆదివారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామాలలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

'ఐఎన్‌టీయూసీతో సంబంధం లేదు'

నల్లగొండ టౌన్: నల్లగొండ జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా ప్రకటించుకున్న వడ్డెపోయిన సైదులుకు సంఘంతో ఎలాంటి సంబంధం లేదని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సంజీవరెడ్డి ప్రకటించిన కమిటీ నిజమైందని, రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించుకున్న మురహరికి ఐఎన్‌టీయూతో సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇతర పార్టీ నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్‌టీయూసీ పేరుతో ప్రకటనలు చేస్తున్నారని ఖండించారు. అలాంటి తప్పుడు ప్రకటనలు చేసే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వెంకటేశ్వర్లు, సుంకిశాల వెంకన్న, నర్సిరెడ్డి, షరీఫ్, బీరయ్య, నాగరాజు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

నకిరేకల్: మండలంలోని చందంపల్లిలో నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన ప్రత్యేక శిబిరం శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ప్రముఖ కవి, సీనియర్ అధ్యాపకుడు బెల్లి యాదయ్య పాల్గొని సమాజ సేవ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ సేవా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ప్రోగాం అధికారి హబీబ్, అధ్యాపకులు డాక్టర్ శేఖర్, హరిత, శంకర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో హోలి సంబురాలు



మర్రిగూడ: సెయింట్ మేరీ పాఠశాలలో హోలి ఆడుతున్న విద్యార్థులు



కట్టంగూర్: సాందీపని పాఠశాలో హోలి ఆడుతున్న విద్యార్థులు

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు చేస్తాం



నల్లగొండ: భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీవైఎఫ్‌ఐ నాయకులు



మునుగోడు: భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు



నకిరేకల్: సీపీఎం ఆధ్వర్యంలో..

నల్లగొండ టౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు చేస్తామని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. శనివారం వారు నల్లగొండ పట్టణంలోని డీవైఎఫ్‌ఐ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, స్పందన, అంజలి, స్వాతి, కావ్య, మాధవి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయం(మగ్దూం భవన్)లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ భగత్‌సింగ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో బూడిద సురేష్, మురళీకృష్ణ, నవీన్, పులకర ఆంజనేయులు, బండారు శంకర్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని సామాజిక సేవకురాలు కంబాల శివలీలారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కనగల్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిక్షాల మహేష్, అశోక్‌రెడ్డి, స్వర్ణ, సుమతి, జానమ్మ, మణెమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా శనివారం నకిరేకల్ పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్, సాయికిరణ్, శ్రీకాంత్, శిర కృష్ణ, పవన్, అరవింద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్ పట్టణంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకురాలు కందాల ప్రమీల, మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు మర్రి వెంకటయ్య, యానాల క్రిష్టారెడ్డి, వంటిపాక కృష్ణ పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి: మండలంలోని కేతేపల్లి, తుంగతుర్తి గ్రామాలలో శనివారం డీవైఎఫ్‌ఐ, సీపీఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం, డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శులు సీహెచ్. లూర్దుమారయ్య, జానకిరాములు, నాయకులు ఎల్. రాజు, కె. శోభన్, ఏడాకుల కోటయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, సైదుల శ్రీను, డెంకల లింగయ్య, గన్నపురెడ్డి చంద్రారెడ్డి, సిరుపంగి అంజి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరిపారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో గడ్డం నవీన్, పుల్కరం అంజనేయులు, బండారి శంకర్, కట్కూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు: మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్, కురుపాటి పరమేష్, కొండ్రెడ్డి సాయి, ఇరిగి సైదులు, పల్లె రాజు, జక్కలి సాయి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలో భగత్‌సింగ్ చిత్రపటానికి ఎంపీటీసీ సిలివేరు విష్ణు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జ్ఞాతుతమ్మ ప్రేమ్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ గంగుల నరసింహ, కంబల్ల రవిగౌడ్, మునగాల నాగిరెడ్డి, కర్నాటి సత్తయ్య, నడిమింటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.